# పగటివేషాలు

ఆర్టీసీ బస్టాండ్ రద్దీగా ఉంది.

దీపావళి సెలవులు కావటం వల్ల జనం బస్సుల కోసం ఎగుగు చూస్తున్నారు. కావలసిన బస్సు రాగానే అందరూ గబగబా దాని చుట్టూ మూగుతున్నారు. క్యూలో నిలుచోవటం వంటివి మనకు సరిపడవు కదా. అయినా చేరవలసిన గమ్యానికి సాధ్యమయినంత త్వరగా చేరుకోవాలనే తపన అందరికీ ఉంటుంది. మన దేశంలో రూల్సు, నీతి నిజాయితీ, క్రమశిక్షణ వంటి అంశాలకు అంతగా ప్రాముఖ్యత లేదు. అవన్నీ పుస్తకాలలో మేధావులు చదువుకోటానికి మాత్రమే పనికొస్తాయి అని సామాన్య జనం నమ్మి వాటిని ఏనాటి నుంచో ఆచరించడం మానేశారు. అప్పుడప్పుడు వ[illegible]లు, ప్రభుత్వాధికారులు మాత్రం అవినీతి, చెడు... వం[illegible] వాటిని చీల్చి చెండాడుతామని ప్రకటనలిస్తారు. ఇది చదివి సదరు అధికారులు, మంత్రుల సిబ్బందీ విరగబడి నవ్వుకుంటారు.

'చేతిలో చెయ్యేసి చెప్పు బావా... చేసుకున్న బాసలు... చెప్పుకున్న ఊసులు... చెరిపివేస్తానని, మరచిపోతానని...'

చిడతలు వాయిస్తూ... అడుక్కోటానికి నా దగ్గరకు వచ్చి... చేతులు నా ముఖం దగ్గర ఊపుతున్న వాడి 'గోల'కు ఆలోచనల నుంచి ఈ లోకంలోకి వచ్చాను.

వాడి వేషం చిత్రంగా ఉంది.

భూజాలు దగ్గర నుంచి కాళ్ళ వరకూ ఒకటే పొడవాటి చొక్కా. మాసిపోయి ఉంది. ఒక కాలికి 'బాటా' చెప్పు... మరో కాలికి... చిరిగి కుట్లుపడ్డ హవాయి చెప్పు. మెడలో ఏదో పార్టీ గుర్తు ఉన్న మఫ్లర్... ముఖానికి నీలం... గులాబీ... తెలుపు పౌడర్ల మిశ్రమం పూసుకున్నాడు. రెండు కాళ్ళ మీద అటూ ఇటూ గెంతుతూ చిడతలు వాయిస్తూ...

'చేతిలో చెయ్యేసి చెప్పు బావా...' చిత్రాతి చిత్రంగా కంఠాన్ని అటు ఆడా కాక... ఇటు మగా కాని రీతిలో [illegible]తూ పాడుతున్నాడు.

నాకు తోచింది నేను అతనిలో చేతిలో వేశాను.

బస్సింకా రాలేదు. నేనొచ్చి దాదాపు అరగంట పైనే గడిచిపోయింది. నాకు అంత త్వరగా చిరాకు కలగదు. ఎందుకంటే బస్సు... రైలు స్టేషన్లలో జనాలను చూస్తూ వారిని నిశితంగా పరిశీలిస్తూ నా కథలకు ప్లాట్సను వారి నుంచి స్వీకరిస్తూ గంటల తరబడి గడపడం నాకలవాటే. కనుక బస్సెంత ఆలస్యంగా వచ్చినా నాకు వచ్చిన నష్టంలేదు.

ఇంతలో...

ఒక విద్యార్థిని... బహుశా ఇంటర్మీడియెట్ చదువుతూ ఉండవచ్చు. నా ప్రక్కన కూర్చుంది.

చేతిలో పుస్తకాలు. పుస్తకాలపైన టిఫిన్ బాక్స్. పొందికగా కూర్చుంది. నావైపు ఒకసారి చూసింది. నా వయసు 'ప్రమాద స్థాయిని దాటిన' వయస్సు అని గ్రహించి నిశ్చింతగా నన్ను తగులుతూ మరీ కూర్చుంది.

దాదాపు పది నిమిషాలు గడిచిపోయాయి.

ఒకబ్బాయి... హిందీ సినిమాలో హీరో లాగున్నాడు. బుగ్గలవరకు త్రిభుజాకారంలో ఉన్న చెంపలు, నల్లని జీన్ ప్యాంట్‌పైన నీలం రంగు ఆఫ్ చేతులు టీ షర్ట్... పెద్ద బెల్టు... ఎత్తు హైహీల్స్ టైప్ చెప్పులు. అతను కూడా బహుశా ఇంటర్మీడియెట్ చదువుతున్నట్టు ఉన్నాడు. అతనొచ్చి ఆమె పక్కన కూర్చున్నాడు.

ఆమె - అతను మాట్లాడుకుంటున్నారు. వారెంత మెల్లగా మాట్లాడుకుంటున్నా అవి నా చెవిన పడుతూనే ఉన్నాయి.

'నిన్న సినిమా హాల్ దగ్గర ఉండమన్నాను. లేవు. బొత్తిగా నా మీద నీకు ప్రేమ లేదు కదా...' అతను.

'నేను చెప్పిందేమిటి... నీవు చేసిందేమిటి... నిన్న నా పుట్టినరోజు. నాకిష్టమైన గులాబీరంగు చుడీదార్ తెమ్మన్నాను తెచ్చావా... తిరిగి నీవన్న చెత్త సినిమాకు నేను రాలేదని నింద ఒకటీ. అయినా ఈ మధ్య నీవు మారిపో

గబా బస్సు ఎక్కింది. కిటికీ పక్కన సీటులో కూర్చుంది.

ఇతను ఒక ఐస్‌క్రీమ్ తెచ్చి ఆమెకిచ్చాడు.

బస్సు కదిలింది. ఆమె చేతులూపింది. గాలిలో 'కిస్' పాస్ చేసింది.

అతను దానిని అందుకున్నట్లుగా 'నటించాడు'


బస్సు వెళ్ళిపోయింది. ఆమెను తీసుకువెడుతూ...

ఆ యువకుడు మరలా నా దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. నేనుండలేక... ఆసక్తిగా - అతనిని మాటల్లో పెట్టాను.

'ఏం చదువుతున్నావ్ బాబూ...' అడిగాను.

అతను నావైపు చిరాకుగా చూశాడు. బంకలాగ ఉన్నాడే... అనుకున్నాడు కామోసు. నేను వదలదలచుకోలేదు.

'ఆ అమ్మాయి ఎవరు...' ఈ మాటతో అతనికి ఉత్సాహం వచ్చింది.



యావు...' ఆమె ఏడుస్తున్నట్టుగా ముక్కు ఎగబీల్చింది.

'ఏడవకు... ఏం చేయమంటావ్ చెప్పు. మా నాన్నకు ఎన్నో అబద్ధాలు చెబితే కాని... సినిమాకైనా డబ్బులు దొరకలేదు. చుడీదార్ కొనడమంటే... ఎంత కష్టమో. నీవే ఆలోచించు. అయినా ప్రేమంటే చుడీదార్‌లు కొనడమేనా...' అతని గొంతులో గొప్ప 'అవకాశం' మిస్ చేశావనే బాధతో కూడిన నిష్ఠూరం ఉంది.

'సర్లే కాని... ఓ ఇరవై రూపాయలుంటే సర్దగలవా... జ్వరంగా ఉంది. డాక్టర్ దగ్గరకు వెళ్ళాలి' ఆమె అర్థింపు.

దానికి అతను కరిగిపోయి... గబగబా ఆమె తలపై, నుదుటిపైన చేతులుంచి... 'నిజమే సుమా... ఇదిగో ఇరవై రూపాయలు...' అంటూ పర్స్ తీసి... అందులో ఉన్న కాస్త డబ్బును ఆమె కిచ్చేశాడు.

ఇంతలో ఆమె ఎక్కవలసిన బస్సు వచ్చింది. ఆమె గబ

భమిడిపాటి గౌరీశంకర్

'నా గర్ల్ ఫ్రెండ్...' గర్వంగా చెప్పాడు.

'ప్రేమించుకుంటున్నారా?'

'అవునండి. గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నాం. కాని... ఎప్పటికీ పడటంలేదు. ఖర్చు మాత్రం పెరిగిపోతోంది. సుఖం మాత్రం లేదు...' 'సుఖం' అంటే ఏమిటో?

'అయితే పెళ్ళి చేసుకోకూడదూ...' అన్నాను.

'అమ్మో... పెళ్ళా... ఉద్యోగం, సంపాదన అదీ లేకుండా... ఆమె కులం వేరు. మా కులం వేరు. డబ్బు కూడా లేదు. వాళ్ళ నాన్న గుమాస్తా. మా నాన్న ఎమ్మార్వో. ఏదో చేప గాలానికి తగలక పోతుందా... కొంతకాలం జరగక పోతుందాని తాపత్రయ పడుతుంటే గొప్ప పతివ్రతలా ఫోజు...'

'మరి ప్రేమా అదీ?'

'ఆ... ప్రేమా దోమా... జాన్తానయ్. మా ఫ్రెండ్స్ అంతా నాకొక్కర్తేనా గర్ల్ ఫ్రెండ్ లేదని వెక్కిరిస్తుంటే... ఇదిగో దీన్ని సెట్ చేసుకున్నాను. అయినా ఈ రోజుల్లో ప్రేమలు

లేవండి. ఉన్నవన్ని అవసరాలు తీర్చుకోవడం కోసం మార్గాలే. ఇందుకోసం ఎవరి మటుకు వారు డ్రామాలాడుతాం. అంతే...'

అతనిని మరి కదపదల్చుకోలేదు. ప్రేమను బస్టాండ్ స్థాయికి దిగజార్చి, దాని గురించి ఇంత చీప్‌గా మాట్లాడుతతున్న ఆ యువకునితో మాటలు అనవసరం అనిపించాయి.

ఇంతలో మరో అమ్మాయి వచ్చింది. ఈమెను కూడా అతను ప్రేమిస్తున్నానని కబుర్లు చెప్పాడు. మొదటి అమ్మాయితో చెప్పిన మాటలనే 'మరలా' వినిపించాడు. కాకపోతే... ఒకటే తేడా... ఈమెకు చీర కొనటం కోసం... ఇద్దరూ కలిసి బజారు వైపుగా వెళ్ళిపోవడం... ఓ కొసమెరుపు.

ప్రేమంటే ఎంతగా చవకగా మారింది వీరికి. అసలు వీరి దృష్టిలో ప్రేమంటే శారీరక అవసరాలను తీర్చుకోవటం లాగుంది. ఆకర్షణకు 'ప్రేమ' పేరు పెట్టి సరదాలు తీర్చుకోవడం ఎంత దారుణమైన విషయం. అయినా తప్పు వారిది కాదు. స్నేహితులు... సినిమాలు... టీవీ సీరియల్స్... ఇవి వారిని పెడతోవను పట్టిస్తున్నాయి. ఇంట్లో పెద్దవారికి సహితం వీరిని గమనించి సక్రమమైన దారిలో పెడదామన్న ఆలోచన కలగకపోవటం విచిత్రం. విచారకరం. ఎవరి పిల్లలు పైన వారి అతి నమ్మకం ఉండటం సహజమే. కాని వయస్సొచ్చిన పిల్లలు దైనందిన చర్యలను గమనించవలసిన అవసరం లేదా?

నేనెక్కవలసిన బస్సు రావడంతో బస్సెక్కాను.

బస్సు కదిలింది.

కిటికీ పక్కన సీటు దొరకటంతో ప్రాణానికి హాయిగా ఉంది.

ఇంతలో బస్సు సడన్‌గా ఆగింది. రైలు రాకను సూచిస్తూ... గేటు వేసుంది. నేనెక్కిన బస్సు ముందు ఎన్నో బస్సులు. లారీలు నిలిచి ఉన్నాయి.

నేను బస్సు దిగి... అలా రైల్వే ట్రాక్ వరకు నడిచాను. అక్కడ ఓ కొబ్బరిబోండాలు అమ్ముతున్న దుకాణం దగ్గర నిలబడిన జంట నన్ను ఆకర్షించింది.

వారి దగ్గరకు వెళ్ళాను. వారి పక్కన నిలబడి నేను కూడా ఓ బోండాం అడిగి కొట్టించుకొని నెమ్మదిగా తాగుతున్నాను.

'నా ప్రేమ సంగతి ఏం చేశావ్?' ఆ యువకుడి అభ్యర్థన.

'నాకు చేయిస్తానన్న చైన్ సంగతి ఏం తేల్చావ్...' ఆమె అధికార స్వరం.

'డబ్బులు కోసం చూస్తున్నాను. నా మిత్రుడ్ని అడిగాను. రేపు ఇస్తానన్నాడు. ఎల్లుండికల్లా రెడీగా ఉంటుంది. సరే... ఇంతకీ... ఆ గొలుసుతో ఎక్కడ కలుసుకుందాం...' 'ఎక్కడ' అనే పదంలో ఎన్నో అర్థాలు.

అతని మాటకు ఆమె సిగ్గు పడింది. అతని బుగ్గ మీద సుతారంగా చిటికె వేసింది. అవును మరి... బంగారం చైన్ కదా మరి బహుమానం. ఇద్దరూ చేయీ చేయీ కలుపుకొని బస్సు దగ్గరకు వెళ్ళారు. వాళ్ళ వెనుకనే నేను కూడా.

బస్సులో మాత్రం... ఇద్దరూ ఒకే సీటులో కూర్చోలేదు. తెలివైన వారే.

నేను నా సీట్‌లోకూలబడ్డాను.

యువతలో ప్రేమంటే ఎంత గౌరవం... ఎంతటి విలువ ఉన్నాయో నా కర్థమయింది. దేవదాసు... మజ్నూలకు ఎంత బుద్ధి లేదు. వారెంతటి బుద్ధిహీనులు.

అయితే ఒక్క విషయం మాత్రం నన్ను ఆనందపరచింది. ప్రేమ పేరుతో ఎవరో నూటికి ఒకరు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు కాని... దాదాపుగా తొంభై శాతం యువతీ యువకులు ప్రేమకన్నా 'కెరీర్' మిన్న అని భావిస్తున్నారు. ప్రేమ అనేది ఓ ఎంటర్‌టైనరని వారి ఉద్దేశం. ఇదీ ఒకందుకు మంచిదే.

ఇంతకూ... నేను రైల్వే గేటు దగ్గర చూసిన 'బంగారు గొలుసు'ను కోరిన అమ్మాయి ఎవరో చెప్పనే లేదు కదూ.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో యువకునికి 'గులాబీ రంగు చుడీదార్' కోరిన అమ్మాయే.

ఎవరో సినీ కవి అన్నట్టు 'ఎవడన్నాడండీ బాబూ... భారతదేశం ముందుకు పోవడంలేదని...'

నిజమే కదా...

బస్సు కదిలింది.

నాకెందుకో ఇందాక... ఆర్టీసీ బస్టాండ్‌లో కనిపించిన పగటి వేషగాడే గుర్తుకు వస్తున్నాడు.

ఒకరినొకరు ప్రేమ పేరుతో మోసం చేసుకుంటూ తమ అవసరాలు... ఆనందాలను, కోరికలను తీర్చుకుంటున్నారు. వారు వేస్తున్నవి వేషాలే.

భుక్తి కోసం... ఆకలి తీర్చుకోవడం కోసం ఎవరినీ మోసం చేయకుండా తనను తాను వంచించుకోకుండా... తనకు తెలిసిన భాషలో... తనకు తెలిసిన వేషంలో... అడుక్కోవడం.

నా దృష్టిలో ఎంతో చదువుకున్న పగటి వేషాలు వంటి 'పాత్రలతో' న...టి... స్తు...న్న యువతీ యువకుల కంటే ఆ పగటి వేషగాడే నయం.

మీరేమంటారు? ★

(8వ పేజీ తరువాయి)

మందులు, వస్త్రాలను బాధితులకు అంద చేయటమే కాక తెగిపోయిన రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలను పునరుద్ధరించటంలో నౌకాదళం నిర్విరామ కృషి చేసింది

కార్గిల్ పోరాటంలో సైనిక దళం తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. నౌకా దళం ప్రత్యక్షంగా యుద్ధరంగంలోకి దిగలేదు. శత్రువుకు సముద్ర మార్గం ద్వారా ఏదీ అందకుండా నిరోధించటంలో విజయం సాధించింది. ఫలితంగా పాకిస్థాన్ తినే తిండి దగ్గర నుంచి అత్యవసరమైన ఆయిల్ కోసం విల విల్లాడి పోయింది.

## నిధుల కొరత

సైనిక, వైమానిక దళాలకు లభించే నిధులతో పోల్చి చూసినప్పుడు నౌకా దళానికి అతి తక్కువ శాతం నిధులు లభిస్తున్నాయి. రక్షణ బడ్జెట్‌లో కనీసం పది నుంచి పద మూడు శాతంలోపే లభిస్తున్న కేటాయింపుల వల్ల విస్తరణ పథకాల అమలు కుంటు పడుతున్నదన్న వాదన ఉంది. ప్రభుత్వాలు మారిన ప్రతి సారి నౌకా దళానికి సంబంధించి ప్రాధాన్యతలు మారిపోకుండా చూసే ఉద్దేశ్యంతో రానున్న రెండు దశాబ్దాల అవసరాలనులెక్కలోకి తీసుకుని ఒక కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించారు. ఈ ప్రణాళిక మేరకే భవిష్యత్‌లోనౌకా దళం మరిన్ని మెరుగులు దిద్దుకుని మరింత బలాన్ని సమకూర్చుకుని దేశ రక్షణకు మరింతగా బలపడే అవకాశాలున్నాయని చెప్పక తప్పదు.

★

త్వరలో కొత్త శీర్షిక

## ధర్మ సందేహాలు

శాస్త్ర విషయాలు తెలుసుకుంటున్నపుడు, పురాణగాథలు చదువుతున్నపుడు, వర్తమాన జీవితగమనంలోనూ అనేక సందేహాలు రావడం అత్యంత సహజం.. ద్రౌపది ధుర్యోధనుడిని చూసి నవ్విందా? రావణుడు సీతను స్పృశించాడా? లేదా?, శ్రీకృష్ణుడు **16**వేల మంది గోపికలను పెళ్లాడాడా? పూర్వం ఆయుః ప్రమాణం తక్కువ వుండేది.. ఇప్పుడు పెరిగింది. ఇది సైన్స్ ప్రభావమా.. బ్రహ్మదేవుడు రాత మార్చాడా?, , ఇలాంటి ఎన్నో సందేహాలకు ఇప్పుడు ఆదివారం ఆంధ్రభూమిలో సమాధానాలు లభించనున్నాయి. పురాణేతిహాసాలపై సాధికార వ్యాఖ్య చేయగల సుప్రసిద్ధ పండితుడు, బహుగ్రంథ రచయిత ఏలూరిపాటి అనంతరామయ్య మీ సందేహాలకు సమాధానాలిస్తారు. మీ సందేహాలను వెంటనే కార్డుపై రాసి పంపండి. చిరునామా- ఎడిటర్, ధర్మసందేహాలు, ఆంధ్రభూమి ఆదివారం అనుబంధం, **36**, సరోజినీ దేవి రోడ్, సికిందరాబాద్-3